ప్రజాశక్తి
బుధవారం 13 ఆగస్టు 2025 5
శ్రీ సత్యసాయి





యూరియా కోసం సొసైటీ కార్యాలయం వద్ద రైతులు

యూరియా కోసం రైతుల నిరీక్షణ

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని వివిధ గ్రామాల రైతులు మంగళవారం రొద్దం సొసైటీ వద్ద యూరియా కోసం బారులు తీరారు. సోమవారం దాదాపు 280 పాకెట్లు యూరియా వచ్చిందని విషయం తెలుసుకున్న రైతులు మంగళవారం సొసైటీ వద్దకు చేరుకున్నారు. అయితే ఒక్కొక్కరికి 2పాకెట్లు మాత్రమే సొసైటీ సిబ్బంది ఇచ్చారు. దీంతో మరికొంతమంది వెనుతిరగారు. యూరియా పర్టిలైజర్ దుకాణాల వద్ద కూడా అందుబాటులో లేకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉన్నా వారు అధిక ధరలు చెబుతుండటంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు రైతుల ఇబ్బందులు గుర్తించి యూరియాను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలన ప్రజా పోరాటలు నిర్వహించాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. కదిరిలో నిర్వహించిన సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా 14వ మహాసభలు చైతన్య భరిత వాతావరణంలో కొనసాగాయి. భవిష్యత్తు కర్తవ్యాలపై నాయకులు చేసిన ప్రసంగాలు పార్టీ శ్రేణులను చైతన్యం చేశాయి. రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలను మరింతగా చేపట్టడంతో పాటు ప్రజా సంఘాలను ఏర్పాటు చేసుకుని మరింత ముందు కెళ్లాల్సిన అవసర ముందని నాయకులు పిలుపునిచ్చారు. మహాసభల్లో జిల్లా అభివద్ధి కార్మిక, వ్యవసాయ రంగ సమస్యలు, కూటమి ప్రభుత్వం హామీల అమలుపై ప్రతినిధులు చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించారు.



మహాసభల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు

◆ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ముందుకు...
◆ సిపిఎం జిల్లా మహాసభల్లో నాయకుల పిలుపు
◆ కదిరిలో విజయవంతంగా సిపిఎం జిల్లా మహాసభలు
◆ జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చ
◆ భవిష్యత్తు కర్తవ్యాలపై దిశానిర్దేశం

బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం
◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

రాష్ట్రంలోనూ మతతత్వ విధానాలు
◆ వి.రాంభూపాల్

సమరశీల పోరాటాలు..!

ప్రజాశక్తి-కదిరి టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం 14వ మహాసభలు కదిరి పట్టణంలో మంగళవారం జరిగాయి. పట్టణంలోని ఎన్జీవో హోంలో కామ్రేడ్ బడా సుబ్బిరెడ్డి, కామ్రేడ్ పోలా రామాంజనేయులు ప్రాంగణంలో మహాసభ, ప్రతినిధుల సభ జరిగాయి. జిల్లా నలమూలల నుంచి సిపిఎం ప్రతినిధులు మహాసభల్లో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా నాయకులు ఇఎస్.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథులుగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ హాజరయ్యారు. ముందుగా సిపిఎం జెండాను రైతుసంఘం సీనియర్ నాయకుడు రాజారెడ్డి ఎగరవేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నాయకులు, ప్రతినిధులు అంజలి ఘటించారు. మహాసభల ప్రారంభం సందర్భంగా వి.శ్రీనివాసరావు ప్రసంగించారు.

కార్పొరేట్, మతోన్మాద పాలన
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

'ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో మతత్వ, కార్పొరేట్ విధానాలను అవలంభిస్తూ ప్రజల మధ్య చీలిక తెస్తున్నారు. పచ్చటి పొలాలను బలవంతంగా కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. ఓ వైపు ట్రప్ భారతదేశంపై సుంకాల మోత మోగిస్తున్నా నోరమెదపకుండా ప్రధాని నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారు. కార్పొరేట్, మతత్వ పాలన సాగిస్తున్నా ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి.' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో కర్నాటక రాష్ట్రం బెంగళూరు సిటీ



అమరవీరుల స్థూపం వద్ద వి.శ్రీనివాసరావు నివాళి

మహాదేవపురం నియోజకవర్గంలో లక్ష పైచీలుకు దొంగ ఓట్లు సృష్టించారని, ఈ దొంగ ఓట్ల వ్యవహారంపై ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని భారత ఎన్నికల సంఘాన్ని నిలదీస్తున్నా ఇప్పటికీ సమాధానం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. అలా కాకుండా ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే విధంగా బిజెపి అడుగులకు మడుగులు వత్తుతూ పని చేయడం విచారకరం అన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా తప్పుపడుతూ పార్లమెంట్‌ను కుదిపేస్తున్నాయన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న ఎంపీలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. వాస్తవాలను చెప్పేందుకు ప్రయత్నిస్తున్న వారిని అరెస్టు చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమే అన్నారు. మోడీ మూడవ సారి ప్రధాని అయ్యాక మతోన్మాద పాలనను మరింత ఎక్కువ చేశారన్నారు. దేశంలోని ముస్లిములను అణిచివేసే విధానాలను అధికం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలకు ఓటు హక్కు లేకుండా చేసేందుకు వారి పూర్వీకులు భారతదేశస్తులే అని నిరూపించుకోవాలంటే షరతులు విధిస్తుండడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా మోడీ అడుగులకు మడుగులు ఒత్తుతూ దాసోహం అనడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి రైతుల పచ్చ పొలాలను



బలవంతంగా లాగేసుకుని కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుంచి వేల ఎకరాల భూములను లాగేసుకున్న ప్రభుత్వాలు ఒక్క పరిశ్రమను కూడా ఇంత వరకు ఏర్పాటు చేయలేదన్నారు. అంతర్జాతీయ కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చామని గొప్పలు చెప్పే పాలకులు పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలు, వారి ఉపాధి గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. పి4 జపం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాని వల్ల ప్రజలకు ఏమి మేలు జరుగుతుందో చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికీ కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే ఆలోచన తప్ప ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశం లేదన్నారు.

రాష్ట్రంలోనూ మతతత్వ విధానాలు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీజేపీ ఇక్కడ కూడా మతతత్వ పాలన సాగించే ప్రణాళికతో ముందుకెళ్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అడ్డుపెట్టుకుని బీజేపీ మతతత్వ విధానాలను అమలుచేస్తోందని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడి జరిగితే అక్కడి మైనార్టీలు తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో క్వాంటమ్ సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటనలు చేస్తున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఇది సాధ్యపడలేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. రాజధాని ప్రాంతం కోసం రైతుల నుంచి తీసుకున్న 32,000 ఎకరాలు భూమి చాలదన్నట్లు ఇప్పుడు మళ్లీ రైల్వే స్టేషన్ కోసం 12 వేల ఎకరాలు భూమి తీసుకునేలా వ్యూహం అమలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో గత మూడు సంవత్సరాల ఉద్యమాలను సమీక్షించుకుని మహాసభల వేదికగా భవిష్యత్తులో తలపెట్టే ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన సిపిఎం పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రంలో సిపిఎం నాయకులు జడ్పీ.శ్రీనివాసులు, జంగాలపల్లి పెద్దన్న, జిఎల్.నరసింహులు, లక్ష్మీనారాయణ, దిల్షాద్, పెనుగొండ హరి, ప్రవీణ్ కుమార్, శ్రీదేవి, జగన్మోహన్ పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శిగా రామకృష్ణ



రామకృష్ణ

శ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం 14వ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా రామకృష్ణను ఎన్నుకున్నారు. ఈయనతో పాటు 11 మందితో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా జడ్పీ.శ్రీనివాసులు, ఈఎస్.వెంకటేష్, జిఎల్.నరసింహులు, లక్ష్మీనారాయణ, దిల్షాద్, పెనుగొండ హరి, జంగాలపల్లి పెద్దన్న, జగన్మోహన్, ప్రవీణ్ కుమార్, శ్రీదేవిలను ఎన్నుకున్నారు. నూతన జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలు, కార్మిక వ్యవసాయ రంగ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. రాబోయే మూడు సంవత్సరాల లక్ష్యాలను నిర్దేశించుకుని అందరి సహకారంతో ముందుకెళ్తామన్నారు.

మున్సిపాల్టీ ఆదాయం పెంపునకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

మున్సిపాలిటీకి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో కదిరి మున్సిపల్ అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కదిరి పట్టణంలో పాత మున్సిపల్ కార్యాలయం భవనం, హిందూపురం రోడ్డులో గల పాత మున్సిపల్ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నాయన్నారు. వాటిని పడగొట్టి షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందన్నారు. అంతేగాక మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన వనరులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ దిల్షా దున్నిసా, మున్సిపల్ పట్టణ ప్రణాళిక రీజినల్ డైరెక్టర్ సంజీవ కుమార్, కదిరి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

రాహుల్ గాంధీపై విమర్శలు సరికాదు : రఘువీరా

ప్రజాశక్తి - మడకశిర టౌన్

కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీపై మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు చేయడం సరికాదని మాజీమంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్న పదవి కోసం మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి రాహుల్ గాంధీ పై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాహుల్ గాంధీకి తెలివితేటలు లేవని ఆరోపించడం చూస్తే కిరణ్‌కుమార్‌రెడ్డి పదవి కోసం ఎంతో దిగజారుతున్నారో అర్థం అవుతోందన్నారు. అన్నం పెట్టిన చేతులను నరికి వేయడం అనేది తప్పు అని కిరణ్ కుమార్ రెడ్డి తెలుసుకోవాలన్నారు. పదవి కోసం ఇలా దిగజారడం తప్పు అని అన్నారు. పార్టీలు మారడం తప్పు కాకపోయినా నైతిక విలువలను విస్మరించడం చాలా తప్పు అని అన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కొత్తచెరువు

సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేసే కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జేఏసీ కన్వీనర్ రాము డిమాండ్ చేశారు. తమకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు మంగళవారం స్థానిక కేశపురం పంప్ హౌస్ వద్ద ఆది మానవుని వేషంలో ఆకులు కట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సత్యసాయి నీటి పథకం కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.. శాంతి యుతంగా నిరసన చేస్తున్న అధికారులు స్పందించలేదన్నారు. పరిస్థితులు ఇలా కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి వాటర్ సప్లై కార్మికులు పాల్గొన్నారు.

అందరికీ అనుకూలంగా మార్కెట్

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ నడిబొడ్డున ఉన్న పురపాలక సంఘానికి చెందిన కూరగాయల మార్కెట్ ను వ్యాపారులకు, వినియోగదారులకు అనుకూలంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏ వీరయ్య పేర్కొన్నారు. కూరగాయల మార్కెట్లో అక్రమంగా నిర్మాణం చేసిన షెడ్లను తొలగించే ప్రక్రియను మంగళవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల అండదండలతో కొంతమంది వ్యాపారులు మార్కెట్‌లో అక్రమంగా నిర్మాణాలను చేపట్టారని దీంతో అందరికీ ఇబ్బందులు కలిగాయని అన్నారు. వీటితోపాటు కూరగాయల హోల్ సేల్ వ్యాపారులు బస్టాండ్ ఆవరణంలో షెడ్లను నిర్మాణం చేసుకున్నారనిదీనివల్ల బస్టాండ్ కుదించుకుపోయిందని చెప్పారు. మీరందరికి మార్కెట్ కాంప్లెక్స్‌లో షాపులను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు మార్కెట్ చుట్టూ మార్పులను తీసుకొని వచ్చి అందరికీ అనుకూలంగా మార్కెట్ ను తీర్చిదిద్ది పూర్తిస్థాయిలో వినియోగం లోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు జనసేన నాయకులు నిమ్మకాయల రాము తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న బాలయ్య పీఏ వీరయ్య, ఛైర్మన్



బిటిపిలోకి చేరిన నీరు

బిటిపిలో పెరుగుతున్న నీటిమట్టం

ప్రజాశక్తి-గుమ్మగట్ట

కర్నాటకలో కురుస్తున్న భారీ వర్షాలతో భైరవానితిప్ప ప్రాజెక్టుకు నీరు భారీగా చేరి నీటి మట్టం పెరుగుతోంది. బిటిపికి నీటి ఉధృతి పెరిగిన నేపథ్యంలో ఆర్డీవో వసంత్ బాబు మంగళవారం నాడు ప్రాజెక్టును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటిపి సాధారణ నీటిమట్టం 1655 క్యూసెక్కులు(55అడుగులు) కాగా ఇప్పటికే 1652 క్యూసెక్కుల నీరు చేరిందన్నారు. వరద ప్రవాహం 1964 క్యూసెక్కులు ఉందన్నారు. వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే రెండు, మూడు రోజుల్లో పూర్తి సామర్థ్యంతో బీటీ ప్రాజెక్టు నిండుతుందన్నారు. ప్రాజెక్ట్ అధికారులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ వరద ఉధృతమైతే దిగువకు వదలటానికి సిద్ధంగా ఉండాలే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆర్డీవో వెంట గుమ్మగట్ట తహశీల్దార్ రజాక్ వలి, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

ప్రజలను నట్టేట ముంచిన చంద్రబాబు : వైసిపి



పోస్టరు విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - గుడిబండ

అధికారంకోసం అమలుకు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి అధికారంలో కివచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేక రాష్ట్ర ప్రజలను చంద్రబాబు నిట్ట నిలువునా ముంచారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి ఆరోపించారు. గుడిబండలోని తుమ్మల మారమ్మ దేవాలయం ఆవరణంలో, ముత్తుకూరు గ్రామపంచాయతీకేంద్రంలో మంగళవారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ డి ఎల్ యంజారే గౌడ్ అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీ మోసంగ్యారంటీ కార్యక్రమంలో మధుమతి రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కానీ అనేక హామీలను గుప్పించి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. కూటమిప్రభుత్వం అధిరంలోకివచ్చిన ఏడాదికాలంలోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోందని అన్నారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప మాట్లాడుతూ ఇచ్చినహామీలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. తగిన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు రాష్ట్రప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆసందర్భంగా బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పోస్టరును విడుదలచేశారు. ఈకార్యక్రమంలో వైసిపి బిసి సెల్ రాష్ట్ర నాయకులు సత్యానారాయణ, జడ్పిటిసిభూతరాజు. స్థానిక సర్పంచి జీబీ కరుణాకర్ గౌడ్, ముత్తుకూరుసర్పంచి జగదాంబ కిష్టప్ప, సర్పంచులు హనుమంతరాయప్ప, ఓబన్న, పులి రాజు, ఎంపీటీసీలు పాత లింగప్ప, కరియన్న, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యంగా ప్రారంభమైన మండల మీట్

ఎంపీపీ గైర్హాజరు,కోరం లేక గంట వాయిదా

ప్రజాశక్తి-పెనుకొండ

మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి గైర్హాజరు కావడంతో సమావేశం నిర్వహణకు ఆలస్యమైంది. మరోపక్క ఎంపీడీవో నరేష్‌కృష్ణ కడప జిల్లా లో జరుగుతున్న ఎన్నికల విధులకు వెళ్లారు. దీంతో ఈవోఆర్డీ కమలా బాయి ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్వ సభ్య సమావేశ నిర్వహణ చేపట్టారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సిఉంది. అప్పటికి నలుగురు ఎంపీటీసీలు, ఒక కో ఆప్షన్ సభ్యులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఎంపీపీ లేరని సభను వాయిదా వేసి మరో తేదీకి నిర్వహించాలని ఓ ప్రజా ప్రతినిధి భర్త అధికారులకు ఆదేశించినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో సమావేశాన్ని గంట వాయిదా వేశారు. అనంతరం 12 గంటలకు యధావిధిగా సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, ఇద్దరు వైస్ ఎంపీపీలు గైహాజరు కావడంతో నిబంధనల మేరకు ఎంపీటీసీల్లో సీనియర్‌గా ఉన్న మావుటూరు ఎంపీటీసీ శివయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సాదాసీదాగా సమావేశం జరిగింది.

కాలువలే లేకుండా 6 లక్షల ఎకరాలకు నీరెలా ఇస్తారు ?

జలసాధన సమితి నాయకులు



విలేకరుల సమావేశంలో పాల్గొన్న జలసాధన సమితి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పూర్తికాకముందే మాల్యాల వద్ద నీటిని తిప్పి... రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని.... బాధ్యతాయుత పదవిలో ఉండి బాధ్యతలు విస్మరించి రైతన్నలను మోసం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడటం సరికాదని జలసాధన సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మాటలను ఖండిస్తూ మంగళవారం హిందూపురం ప్రెస్ క్లబ్ లో జలసాధన సమితి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హంద్రీనీవా ప్రాజెక్టు పై అవగాహన ఉందా అని ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3.45 లక్షల ఎకరాలకు వీళ్లు ఇవ్వాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తున్నారు...?, ఉమ్మడి జిల్లాలో 1448 చెరువులు ఉండగా ప్రస్తుతం ఎన్ని చెరువులకు నీళ్లు ఇస్తున్నారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా 20065 చెరువులకు నీళ్లు నింపాల్సి ఉంది. ఇందులో ఎన్ని చెరువులకు నీళ్లు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. మడకశిర ప్రాంతంలో అగలి, అమరాపురం మండలాలకు హంద్రీనీవా కాలువలే ఇంకా పూర్తి కాలేదు, ఈ నేపథ్యంలో ఈ మండలాల్లో ఉన్న చెరువులకు ఏ విధంగా నీటిని తీసుకుపోతారని నిలదీశారు. ఏడు సంవత్సరాల నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో 100- 120 చెరువుల కంటే ఎక్కువ చెరువులకు నీరు నింప లేదన్నారు. మాల్యాలనుండి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కులకు కాలువలు వెడల్పు చేసినప్పటికీ జీడిపల్లి నుంచి కింద వరకు లైనింగ్ చేసిన ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు అందించడం సాధ్యం కాదన్నారు. ఉమ్మడి జిల్లాలో 1448 చెరువులకు పూర్తిగా నీళ్లు నింపిన 1.23 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందన్నారు. అది కూడా స్థిరీకరణతోనే సాధ్యమవుతుంది. ఉమ్మడి జిల్లాలో 233 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీళ్లు నింపడానికి అవకాశం ఉన్నప్పటికీ ఇందులో సగం చెరువులకు సైతం ఇప్పటి వరకు నీటిని నింపలేదన్నారు. గత సంవత్సరంలో 7 నెలల పాటు నీరు వదిలి కేవలం 89 చెరువులను మాత్రమే నింపారన్నారు. హంద్రీనీవాకాలువల ద్వారా ఇంతవరకు చెరువుల అనుసంధాన కార్యక్రమాన్ని ప్రారంభించలేదని పిల్ల కాలువలు సైతం ఆయకట్టుకు నీరు అందించే కార్యక్రమాన్ని సైతం చేపట్టలేదని ఇ లాంటి పరిస్థితుల్లో ఆరు లక్షల ఎకరాలకు నీటిని అందించడం సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్న మాటలు ఆచరణ సాధ్యం కాదన్నారు. కాలువలను వెడల్పు చేసి, కాలువల సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచితేనే నీటిని అందించడానికి సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం లైనింగ్ పనులు జరుగుతున్నాయని హంద్రీనీవా కాలువల ద్వారా నీటిని అందించకుండా ఆపారని వెంటనే పనులను ఆపి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రథమ ప్రాధాన్యతగా మడకశిర బ్రాంచ్ కెనాన్ కు వీళ్లు వదిలి అన్ని చెరువులకు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతన్నలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జలసాధన సమితి నాయకులు ఒపిడిఆర్ శ్రీనివాసులు, చైతన్య గంగిరెడ్డి, ధనాపురం వెంకటరామిరెడ్డి, రవికుమార్, జమీల్, పరిగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.


విద్యాసామగ్రి అందజేస్తున్న ఉపాధ్యాయురాలు

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని దొడగట్ట ప్రభుత్వ హై స్కూల్ లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న సరస్వతమ్మ విద్యార్థినికి విద్యాసామగ్రిని మంగళవారం అందజేశారు. ఈ మేరకు ఆమె సొంతడబ్బులో ఎం పి యూ పి పాఠశాలలో విద్యార్థిని మండలకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, తదితర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతం లో ఆమెకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైనందున సొంతపల్లిలో ఎం పి యు పి పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానం చేశారన్నారు. ఆరోజు ఆ విద్యార్థి పలకరించిన ఆమె మాటలు, ప్రవర్తన కల్ల ఆ విద్యార్థి 10వ తరగతి వరకు చదువుకు అయ్యే ఖర్చు తానే భరిస్తానని మాట ఇచ్చినట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం విద్యాసామగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, హై స్కూల్ ఉపాధ్యాయులు ఆంజనేయులు, ఆదినారాయణ, పోతలయ్య, స్వచ్ఛమ్మయ్య, స్పచమ్మయ్య, రమేష్, రంగేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలోని స్నేహలత నగర్ బాలాజీ నగర్ అంగన్వాడీకేంద్రాన్ని సిడిపిఒ శాంతా లక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి వర్కర్లకు పలు సూచనలు చేశారు. పిల్లల బరువు ఎత్తులను పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్ పిల్లలకు డి వార్మింగ్ టాబ్లెట్లను వేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

పొజిషన్ సర్టిఫికెట్ తప్పనిసరి

ప్రజాశక్తి - చిలమత్తూరు.

ఇళ్ల మంజూరు కోసం ధరఖాస్తు చేసుకున్న వారు తప్పని సరిగా పొజీషన్ సర్టిఫికెట్‌ను గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో అందజేయాలని ఆ శాఖ ఏఈ రాజేంద్ర అన్నారు. ఈ మేరకు ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా దాదాపు 1500 మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా అందులో 200 మందికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ఉన్నాయని అన్నారు. సుమారు 1300 మంది పొజిషన్ సర్టిఫికెట్లు కార్యాలయంలో అందజేయల్సుందని చెప్పారు. దరఖాస్తుతో పాటు అందుకు అవసరమైన డాక్యుమెంట్లు కార్యాలయంలో సమర్పిస్తేనే లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు.

600 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

ప్రజాశక్తి - లేపాక్షి

మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఓరియంటల్ పాఠశాల నుండి నంది విగ్రహం వరకు , ఓరియంటల్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 600 అడుగుల జాతీయ జెండాను ర్యాలీలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు .


600 అడుగుల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

డిఫెన్స్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

కేంద్రమంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి

ప్రజాశక్తి మడకశిర టౌన్

మడకశిర నియోజకవర్గానికి మంజూరు చేసిన డిఫెన్స్ పరిశ్రమకు వీలైనంత త్వరగా శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర భారీ ఉక్కు, పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమార్ స్వామిని మడకశిర శాసనసభ్యులు, టీడీపీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కోరారు. "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపధ్యంలో కేంద్రమంత్రి కుమారస్వామిని ఎం.ఎస్.రాజు తో పాటు అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు , అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి వెంకటప్రసాద్ మంగళవారం కలిశారు. బెంగళూరు విమానాశ్రయానికి కేవలం 2గంటల ప్రయాణ దూరంలోనే మడకశిర నియోజకవర్గం ఉందని కేంద్రమంత్రికి ఎం.ఎస్.రాజు వివరించారు. భారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు మడకశిర నియోజకవర్గంలో, ఆగళి మండలంలో అనువైన భూములు పెద్దమొత్తంలో ఉన్నాయని, వాటిలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన చొరవ తీసుకోవాలని కోరారు. మడకశిర నియోజకవర్గానికి అందుబాటులో అంతర్జాతీయ విమానాశ్రయం, 4వే రోడ్ లైన్లు ఉన్నాయని తెలిపారు. డిఫెన్స్ పరిశ్రమను త్వరగా ప్రారంభిస్తే నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. త్వరలోనే డిఫెన్స్ పరిశ్రమకు శంకుస్థాపన చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు


కేంద్రమంత్రితో అనంతపురం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

రేకుల షెడ్డు కింద విద్యాబోధన

శిథిలావస్థలో పాఠశాల భవనం ఇబ్బందుల్లో విద్యార్థులు

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని కందుకూర్లపల్లి ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో విద్యార్థులు భోజనానికి ఏర్పాటుచేసిన రేకులషెడ్డు కిందనే ఉపాధ్యాయులు విద్యాబోధన చేశారు. పాఠశాల భవనం పాతబడడంతో వర్షాలు వచ్చినప్పుడు కారుతోంది. నూతనంగా భవనం నిర్మాణం చేపట్టగా భవనం పనులు పూర్తిగా కాలేదు. టాప్‌వేసి వదిలేశారు. ప్రస్తుతం పాతభవనంలోనే విద్యాబోధన కొనసాగిస్తున్నారు. అయితే ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో పాఠశాల భవనం కారుతోంది. దీంతో పాత భవనంలో ఉండలేక కొత్త భవనం అందుబాటులో లేకపోవడంతో ఈ పాఠశాల నందు దాదాపు 16 మంది విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో మధ్యాహ్న భోజనం తినడానికి ఏర్పాటుచేసిన రేకుల వరండాలోని పాఠాలు బోధిస్తున్నారు. అంతేకాకుండా వర్షం వచ్చినప్పుడు కాంపౌండ్ మొత్తం బురదమయంగా మారిపోతున్నదని గ్రామస్తులు వాపోయారు. అధికారులు, నాయకులు స్పందించి, పాఠశాల భవనాలు మరమ్మతుల చేపట్టాలని, కాంపౌండ్‌లో మట్టి తోలి విద్యార్థులకు సమస్య లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.


రేకుల షెడ్డు కింద కూర్చొన్న విద్యార్థులు

నేరాలు ఘోరాలు

ఆన్‌లైన్ మోసం.. రూ. 70వేలు అపహరణ..!

ప్రజాశక్తి - లేపాక్షి

మండల కేంద్రం లోని ఇస్మాయిల్ అనే వ్యక్తి ఆన్‌లైన్ మోసానికి గురయ్యాడు. ఆతని బ్యాంకు అకౌంట్ నుంచి ఆన్‌లైన్ మోసగాడు రూ. 70వేలు కాజేశారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. అందుకు సంబంధించిన వివరాలు.. మండల కేంద్రంలోని నంది విగ్రహం వద్ద ఇస్మాయిల్ అనే వ్యక్తి హోటల్ నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపధ్యంలో ఇస్మాయిల్‌కు 9211973266 అనే నెంబర్ నుండి ఫోన్ చేసి 'మీ భార్యకి మహిళా సంఘము ద్వారా ఈ రోజు నబల్లే వేల రూపాయలు అకౌంట్‌లో జమ అవుతాయనిఅందుకు ఫోన్‌లో ఉన్న ఫోన్ పే లోని అలర్ట్ గంట పైన క్లిక్ చేయాలి' అని చెప్పాడు. అది నమ్మిన ఇస్మాయిల్ ఫోన్‌లో వ్యక్తి చెప్పిన విధంగా చేశాడు. ఆ వెంటనే ఇస్మాయిల్ బ్యాంకు అకౌంట్‌లో ఇది వరకు తన ముగ్గురు పిల్లలకు సంబంధించిన తల్లికి వందనం కింద జమ అయిన డబ్బులు, హోటల్ నిర్వహణ లో వచ్చిన డబ్బులు మూడు విడతలుగా కట్ అయ్యాయి. ఒకసారి రూ.44 490, మరోసారి రూ. 17103, మూడోసారి రూ.8201లను ఆన్‌లైన్ మోసగాడు దోచుకున్నాడు. తనకు జరిగిన అన్యాయాన్ని తెలుసు కొన్న బాధితుడు, భార్య పిల్లలు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్థానిక ఎస్ఐ నరేంద్ర మాట్లాడుతూ పూర్తి వివరాలు సేకరణ కోసం సైబర్ సెల్‌కి కేసు పంపించామన్నారు. ప్రస్తుతం ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వ్యక్తిగత వివరాలను అపరిచిత వ్యక్తులకు, ఆన్‌లైన్ వ్యక్తులకు ఇవ్వరాదని సూచించారు.

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి జైలు

ప్రజాశక్తి-హిందూపురం

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.2.80 లక్షల జరిమానా విధిస్తూ స్థానిక ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి ఎస్. రమణయ్య మంగళవారం తీర్పు చెప్పారు. లావాదేవీల్లో భాగంగా సుజిత్ కుమార్ అనే వ్యక్తి భద్రయ్య ద్వారా రూ.2.80 లక్షలు అప్పు తీసుకున్నాడు. ఇందుకోసం సుజిత్ కుమార్ భద్రయ్యకు చెక్ ఇచ్చారు. సంబంధిత చెక్కును భద్రయ్య బ్యాంకులో డిపాజిట్ చేయగా నగదు లేకపోవడంతో బ్యాంకు అధికారులు వెనక్కు పంపారు. దీంతో భద్రయ్య తన న్యాయవాది సంపత్ కుమార్ ద్వారా స్థానిక న్యాయస్థానంలో చెక్ బౌన్స్ కేసు నమోదు చేశారు. వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి రమణయ్య నిందితుడికి 6 నెలల సాధారణ జైలుశిక్ష, రూ.2.80 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా విధించిన 2.80 లక్షలు చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు

పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - తాడిమర్రి

మండలంలోని మరువపల్లిలో పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పలువురు ఇళ్లను తనిఖీ చేశారు. సైబర్ క్రైమ్, మహిళల పట్ల జరుగుతున్న నేరాల పట్ల అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీ చేపట్టి రోడ్డు నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొత్తచెరువు

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పుట్టపర్తిలో వందలాది ట్రాక్టర్లతో రైతులు పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం పుట్టపర్తి గణేష్ సర్కిల్ నుంచి సుమారు వందలాది మంది రైతులతో కలసి వందల సంఖ్యలో వచ్చిన ట్రాక్టర్లను వారు ప్రారంభించారు. ఈ రైతు ర్యాలీనీ గణేష్ సర్కిల్,సాయి ఆరామం ,ఆర్టీసీ డిపో ,చిత్రావతి రోడ్డు , కర్ణాటక నాగేపల్లి, జానకంపల్లి, బుక్కపట్నం, బుక్కపట్నం చెరువు కట్టపై,కొత్త చెరువు పట్టణం నెహ్రూ సర్కిల్, మీదుగా మార్కెట్ యార్డు వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను 98 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ ,టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బీసీ గంగన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్, సింగల్ విండ్ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, హరి ప్రసాద్, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, నాయకులు కాంట్రాక్టు లక్ష్మీనారాయణ, రమేష్ రెడ్డి, రవికుమార్, శివ, నల్లమాడ శంకర్, తదితరులు పాల్గొన్నారు.


ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే, మాజీమంత్రి, తదితరులు

సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి

ప్రజాశక్తి - మడకశిర టౌన్

మడకశిర పట్టణ పరిధిలో ఆగస్టు 15 నుండి అమలు చేయనున్న సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపారులు, ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు కోరారు. ఈ మేరకు మంగళవారం బేకరీ, హోటల్, కూరగాయలు, పూలు, పండ్ల దుకాణాలు, వీధి విక్రయదారులు, సంబంధిత వ్యాపారస్తులతో ఏర్పాటుచేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నందున ప్రత్యామ్నాయం గా జ్యూట్ బ్యాగులు, పేపర్ కప్పులు, గుడ్డ సంచులు వినియోగించాలని తెలిపారు.తద్వారా పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ గారు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి ప్లాస్టిక్ కవర్లు, కప్పులు, ప్లేట్లు వినియోగించినా, నిలువ ఉంచుకున్నా, అమ్మినా, కొన్నా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జరిమానా 5వేల రూపాయలు విధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యాపారస్తులు, పారిశుధ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

కుట్టు శిక్షణతో మహిళలకు ఆర్థిక ఆసరా

ప్రజాశక్తి-హిందూపురం

కుట్టు శిక్షణ మహిళల ఆర్థిక జీవనానికి ఎంతో దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలో రహమత్ పురం కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో 144 మంది మహిళలు 90 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రహమత్ పురంలో ఉన్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు 90 రోజులు పూర్తి చేసుకున్నారని, త్వరలోనే కుట్టు మిషన్లతో పాటు సర్టిఫికెట్లను ఎంఎల్‌ఏ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ ఆదిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వార్డు ఇంచార్జ్ ఇలియాజ్, టీడీపీ నాయకులు, శ్రీనివాస్ నాయుడు, షఫీవుల్లా, షఫీ, ఏజాజ్, అబ్దుల్లా, నూరుల్లా, మరదల్ రషీద్, టీఎంసీ గంగులయ్య, మెప్మా సీఓలు, ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.


చైర్మన్‌కు జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి పోటీల్లో 'పురం' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర ఉన్నత విద్యా విభాగం 'సమాచార హక్కు చట్టం' పై నిర్వహించిన రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీల్లో పట్టణంలోని ఎస్. ఎస్.పి.ఆర్ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.ప్రగతి పేర్కొన్నారు. కళాశాలలో బీకాం కంప్యూటర్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మదీహ గత సంవత్సర కాలంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటోందన్నారు. సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర ఉన్నత విద్యా కమిషన్ ఆదేశాల మేరకు ఇప్పటివరకు జరిగిన కళాశాల, ఎన్.ఆర్.సి, జోనల్ స్థాయి (నాలుగు జిల్లాల) లలో జరిగిన పోటీలలో వరుసగా ప్రథమ స్థానంలో నిలుస్తూ ఈ నెల 11న విజయవాడ ఎస్.ఆర్.ఆర్. సి. వి.ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ శామ్యూల్ జోనాతన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరించినట్లు తెలిపారు. అదేవిధంగా విజేతకు పర్యవేక్షకుడిగా కళాశాల తరపున వెళ్లి " సమాచార హక్కు చట్టంపై విద్యార్థుల్లో, ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన రావడానికి, పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి డిగ్రీ కోర్సుల్లో సహచట్టంపై సిలబస్ రూపకల్పన అవసరాన్ని, సామాన్యుల్లో పూర్తిస్థాయి అవగాహన పెంపొందించే మార్గాల్ని సూచిస్తూ ముగింపు కార్యక్రమంలో ప్రసంగించిన కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులును సైతం రాష్ట్ర సమాచార కమిషనర్ ప్రశంసించడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచి, కళాశాల పేరును ఉన్నత స్థానంలో నిలిపిన విజేతను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేశులు, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని తల్లిదండ్రులు జాకీర్ భాష, ముబసీరాలను అభినందించారు.


కమిషనర్ చేతుల మీదుగా ప్రశంశ పత్రం అందుకుంటున్న మదీహ

జాబ్‌మేళా

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జగరాజు పల్లి మంగళకర కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 10 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళా కు సుమారు 165 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 89 మంది వివిధ కంపెనీలకు ఎంపిక అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్ , సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో మంగళకర విద్యాసంస్థల మంగళకర డిగ్రీ కళాశాల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆర్య ప్రకాష్ తెలిపారు, కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, నైపుణ్యాభివృద్ధి ప్లేస్ మెంట్ అధికారి తేజ్ కుమార్ రెడ్డి , నైపుణ్యాభివృద్ధి ఫైనాన్స్ ఆఫీసర్ శివ ప్రసాద్, సీడాప్ జాబ్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, కళాశాల సిబ్బంది హజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు , నిరుద్యోగులను మంగళకర డిగ్రీ కళాశాల మేనేజింగ్ ట్రస్టీ సురేష్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్య ప్రకాష్ , ఏవో జయచంద్ర రెడ్డి తదితరులు అభినందించారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎన్ ఎం యు ఆధ్వర్యంలో డిపో ముందు మంగళవారం గేట్ ధర్నా నిర్వహించారు. డిపో అధ్యక్షుడు శివశంకర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జోనల్ ఉపాధ్యక్షుడు ఎస్. శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు రవితేజ మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీకి చెందిన విజయవాడలోని గవర్నర్ పేట డిపోకు చెందిన 400 కోట్ల విలువచేసే ఆర్టీసీ స్థలాలను అప్పగిస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా ఇచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత 4 సంవత్సరాల నుండి నిలిచిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని కేటగిరీల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ లో ఉన్న పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని విద్యుత్ బస్సులను సంస్థ లేదా ప్రభుత్వం ద్వారానే కొనుగోలు చేసి వాటి నిర్వహణ బాధ్యతలు ఆర్టీసీకి అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో కమిటీ ముఖ్య సలహాదారుడు అప్పిరెడ్డి, డిపో చైర్మన్ ఈశ్వరయ్య, గ్యారేజీ సీనియర్ నాయకులు గయాజ్ భాష, నాయకులు గంగులయ్య, నూర్ మహమ్మద్, కళావతి, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

'టిడిపితోనే అన్ని వర్గాల సంక్షేమం'

ప్రజాశక్తి-హిందూపురం

తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ హిందూపురం నియోజకవర్గం పావులూరి శ్రీనివాసరావు, శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజినప్ప పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏఎంఎస్ ఫంక్షన్ హాలు లో హిందూపురం మండల కన్వీనర్ హెచ్.ఎన్. రాము అధ్యక్షతన హిందూపురం రూరల్ మండలం టిడిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతోందన్నారు. హిందూపురం రూరల్ మండలంలో ఇంటింటికి తెలుగుదేశం రిజిస్ట్రేషన్ వందశాతం దాదాపు 20 బూత్ లలో పూర్తి చేసిన బూత్ ఇంచార్జిలను ఈ సందర్భంగా సన్మానించారు. అదే విధంగా హిందూపురం రూరల్ మండలం నూతన తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థలైన తెలుగు యువత, బిసి సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్, రైతు విభాగం, మహిళ విభాగం కమిటీలను పూర్తి చేసినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు అరుణాచలరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, సర్పంచ్ లు మంజు, చక్కిరప్ప, హనుమంత రాయుడు, శ్రీరాములు, నారాయణ రెడ్డి, ప్రదీప్, ఐటీడీపి అధ్యక్షులు రామాంజి, మాజీ ఎంపీటీసీలు అంజి, ఆంజనేయులు, ప్రకాష్, రామకృష్ణ, శంకర్, బాబు రెడ్డి, వేణు, వీరన్నారాయణరెడ్డి, అంజి, నాగరాజు, అంజిన్ రెడ్డి, టీజీ నాగరాజు, ఉమశంకర్ రెడ్డి, ముస్తఫా, వెంకట్రామ్ రెడ్డి మరియు హిందూపురం రూరల్ మండలం టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - చిలమత్తూరు

చిలమత్తూరు సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రఘు (36) గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం రాత్రి హిందూపురంలో అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. గత ఐదేళ్లుగా లేపాక్షి మండలంలో విధులు నిర్వహించిన రఘు, ఇటీవల బదిలీపై చిలమత్తూరుకు వచ్చాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

ప్రజాశక్తి - ఓబుల దేవర చెరువు

మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఎంపిపి పర్వీన్‌బాను ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు సభ్యులు తమ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో ఈవోఆర్డీ అంజినప్ప, వైస్ ఎంపీపీ లక్ష్మీ దేవమ్మ, ఏవో ఇలియాస్, పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఏపీవో మంజుల పాటు ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజెపి పాఠశాల ప్రిన్సిపల్‌పై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి - బత్తలపల్లి

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘం నాయకుల పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు పాఠశాలలో సీటు కావాలంటే కచ్చితంగా మామూలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. తమ పరిశీలనలో ఇది నిజం అని తేలిందన్నారు. ఈ అంశంపై కనీసం సంబంధిత అధికారులు కానీ, పాలకులు కానీ పట్టించుకోలేదన్నారు. తక్షణమే సంబందిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందకిషోర్, గుణ, ఉమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 వేడుకలకు హాజరవనున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-హిందూపురం

స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో ఆగస్టు 15వ తేదీన జరగబోవు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకష్ణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల హెడ్ మాస్టర్లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల ఆగస్టు 15వ తేదీన స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గంగప్ప, ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు, శ్రీనివాసులు, పిడి లోకనాథ్, టీఎంసీ గంగులయ్య, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షులుగా జంగాలపల్లి సాయికుమార్

ప్రజాశక్తి హిందూపురం రూరల్

రూరల్ పరిధిలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్‌ను ఎస్సీ సెల్ రూరల్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక ఎ యం యస్ పంక్షన్ హాల్‌లో జరిగిన టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో ఎస్సీసెల్ రూరల్ అధ్యక్షులుగా జంగాలపల్లి సాయికుమార్‌ను ఎన్నుకున్నారు.

బదిలీ అధికారికి సన్మానం

ప్రజాశక్తి - తనకల్లు

ఎక్సైజ్ సీఐ గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన మారుతి రావును మండలంలోని వైన్ షాప్ యజమానులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నూతన సిఐ రామ్ ప్రసాద్, ఎస్ఐ లు తిప్పేస్వామి జిలాన్ భాష, ఎక్సైజ్ సిబ్బందితో పాటు తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్, గాలివీటి రమణ నాయుడు, నాయకులు పులికంటి నరసింహులు, షేక్ మహబూబ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

జివిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులుగా బాలకృష్ణనాయక్

నల్లచెరువు : గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ఇస్లావత్ బాలకృష్ణ నాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ నుంచి ఆదేశాలందాయని బాలకృష్ణనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గిరిజనులు, గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేస్తానని చెప్పారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవనం



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ



విద్యార్థినికి ఆల్‌బెండాజోల్ మాత్ర వేస్తున్న ప్రిన్సిపల్



విద్యార్థినికి ఆల్‌బెండాజోల్ మాత్ర వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హిందూపురం

పిల్లలు ఆరోగ్యంగా ఉండడమే దేశ సౌభాగ్యమనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వాసుపత్రిలో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఫైరోజా బేగం పలు సూచనలు చేశారు. పిల్లల సంపూర్ణ ఆరోగ్యం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్య, వైద్య, అంగన్వాడి శాఖలతో పాటు ప్రజల భాగస్వామ్యంతో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిపియూనిట్ వైద్యాధికారి కె. సి.కె.నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి తో పాటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గుడిబండ : జాతీయ నులిపురుగులనివారణ దినోత్సవ సందర్భంగా గుడిబండ మహాత్మ జ్యోతిబాపూలేబాలికలగురుకులకళాశాలలో బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లేపాక్షి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యం లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న అన్నీ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలన అధికారి డాక్టర్ గంగాధర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది సుబ్రహ్మణ్యం, ఎఎన్ఎంలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో మంగళవారం జాతీయ నూలి పురుగు నిర్మూలల కార్యక్రమానికి నిర్వహించారు. వైద్యా అధికారులు మహేశ్వర, మారుతి, ఫక్రుద్దీన్, తహశీల్దార్ బాబురావు ఎంపీడీవో వెంకటరామిరెడ్డి ఎంఇఒ కృష్ణానాయక్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వ విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎస్ రహమతుల్లా, ప్రధానోపాధ్యాయుడు టి ప్రసాద్, పామిడి ముంతాజ్ ఆలీ, చిన్నప్పయ్య , తహర్ అలీ, రాజరత్నం, శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : ప్రతి విద్యార్థి తన శరీరంలోని నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ అని కుమార్ పేర్కొన్నారు. నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1-19 సంవత్సరం వయస్సు ఉన్న విద్యార్థులందరికీ మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లలోను ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు వేయడం జరిగిందన్నారు. భోజనం చేసిన తర్వాత 6073 మంది పిల్లలకి గాను 5830 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణువర్ధన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్స్ అశ్వర్ధ నారాయణ, గౌరమ్మ, ఆరోగ్య కార్యకర్తలు డేవిడ్, మారుతి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : కదిరేపల్లి అంగనవాడి కేంద్రంలో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. జిల్లా వైద్యాధికారిని మంజువాణి, కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నరేష్, వైద్య సిబ్బంది, అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ సురేష్ మాట్లాడుతూ నులిపురుగుల వలన కలిగే అనర్ధాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓబులేసు, అధ్యాపకులు గంగరాజు, దస్తగిరి, వైద్య సిబ్బంది మురళీకృష్ణ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండలంలో నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయి అధికారి డాక్టర్ గంగాధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. టేకులోడు గురుకుల పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించి వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. లావణ్య, సిహెచ్ఒ జయచంద్ర కుమార్, పిహెచ్ఎం లీలావతి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూపురం : స్థానిక ప్రభుత్వ ఎన్.ఎస్.పి.ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ జంతుశాస్త్ర, ఎన్.సి.సి. ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, నులిపురుగుల వల్ల కలిగే అనర్థాలు, వాటి వల్ల కలిగే నష్టాలు గురించి, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ దాదాపు 200 విద్యార్థులకు ఆల్బండోజోల్ మాత్రలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యల్.ఆర్. రమేష్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, ఎన్.సి.సి. సరస్వతి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ ఎ. అమరేష్, ఎల్. రత్నమ్మ ఆశ వర్కర్ తనూజ పాల్గొన్నారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళశాలలో జరిగిన కార్యక్రమంలో పిపి యూనిట్ వైద్యాదికారి కెసికె నాయక్ పాల్గొని నులిపురుగుల గూరించి విద్యార్థులకు వివరించి, విద్యార్థినీలకు ఆల్బండజోలు మాత్ర మింగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనురాధ, వైద్యసిబ్బంది ముస్తఫా, రమేష్, అద్యాపకులు పాల్గొన్నారు.

తాడిమర్రి : మండల పరిధిలో పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులకు అల్బండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత, డాక్టర్ గోవర్ధన్ నాయుడు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగురవేయాలి

ప్రజాశక్తి బత్తలపల్లి

స్వాతంత్ర సమరయోధులు సాధించిన విజయోత్సవానికి గుర్తుగా ప్రతి యేడు నిర్వహించే స్వాతంత్ర దినోత్సవం రోజున దేశభక్తిని చాటుతూ ప్రతి ఇంటిపైన త్రివర్ణ పదాకాన్ని ఎగురవేయాలని ఎంపీడీవో నరసింహనాయుడు తెలిపారు.మంగళవారం బత్తలపల్లి మండల ప్రజా పరిషత్తు కార్యాలయ ఆవరణలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ - హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలను నిర్వహించారు. త్రివర్ణ పతాకంతో కార్యాలయ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఉప మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పి.క్రిష్ణప్ప, కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ :ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల నుంచి పట్టణ పురవీదుల్లో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఆదిశేషా రెడ్డి, ఏ వో కేశవయ్య ,అధ్యాపకులు, విద్యార్థులు,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్, అధ్యాపకులు రామన్న, చంద్రమోహన్, శివన్న, పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో ప్రతాప్, అధ్యాపకులు జయప్ప, తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ : దేశభక్తిని చాటి చెప్పేలా తిరంగా ర్యాలీని మంగళవారం నల్లమాడలో నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ మానవహారం ఏర్పాపు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండలంలో జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులు బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మువ్వన్నెల జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఎంఇఒ తిరుపాల్‌నాయక్, నాయకులు కమల వేమనారాయణ ఆంజనేయులు శంకర్ తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

పుట్టపర్తి రూరల్: పెడపల్లి ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు చే హర్ ఘర్ తిరంగ ర్యాలీ ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి కొండమ రాజు, పాఠశాల కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రాఘవేంద్ర, విక్రమ్, మాజీ సైనికుడు మహానంద పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు త్రివర్ణ జెండాలను పంపిణీ చేశారు. మీ ఇళ్లపై వీటిని కట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, వెంకట నాయుడు, సుజాత, వెంకటేష్,ప్రసాద్ ,వెంకట రాముడు, శివ నాయక్ ,బాలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పెనుకొండ నాయకులు



నల్లచెరువులో ర్యాలీ



పుట్టపర్తిలో ర్యాలీ

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ జె.వి సురేష్ బాబు, టిపిఒ బాల జోషి , జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి బి. హరికృష్ణ తెలిపారు. ఈసందర్భంగా వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 14 నుండి ఎంఐఎస్ డేటా, ఎంఐఎస్ డేటా అనాలసిస్ట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే కోర్సును ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. 10 వ తరగతి , ఇంటర్ పాస్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు డిగ్రీ (బి ఎ అండ్ బీకాం) చేసి ఆసక్తి కల్గిన యువతీ యువకులు తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు..

యువత ప్రపంచంతో పోటీ పడాలి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

యువత ప్రపంచంతో పోటీపడాలని అధికారులు సూచించారు. స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. చిట్టెమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. 1998వ సంవత్సరం నుండి అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.త్రివేణి, ఎస్.షమీఉల్లా, ఎస్.పావని, వి.హైమావతి, ఎస్.తాహిర్ అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.